# మరణానికి మహర్దశ

-పాంగ్రంకి సుబ్రమణి

ఎప్పుడూ లేనిది రొటీన్‌కి మారుగా ఆరోజు వైద్య నిపుణులు, ల్యాబ్ సైంటిస్టుల సంయుక్త బృందం ఏకబిగిన ప్రహ్లాదుపైన మూడు గంటల పాటు వరుస పరీక్షలు జరిపారు. జననాంగాల నుంచి పంచేంద్రియాల వరకూ, చర్మకణాల లోతట్టు వరకూ ప్రిలిమనరీ క్లినికల్ టెస్టులు కొనసాగించారు. రక్తంలో చోటుచేసుకున్న సాంద్రతను కూడా అంచనా వేశారు. ప్రహ్లాదుకి తెలుసు- అవన్నీ మామూలు మెడికల్ టెస్టులు కావని- సూది మొనలా వైద్యరంగంలోకి జొప్పించుకుపోయే వినూత్న విషమ ప్రయోగాలని. వినిశ్వాస వినిశ్రాంత వేళ ఆసరాగా ఆఖరుసారిగా అందించే మధుకరం వంటిది. చిట్టచివరి క్లినికల్ టెస్టులో ఇక మధ్యేతర మార్గమనేది ఉండదు. జీవన్మరణ సరిహద్దుల నడుమ సమస్య అటో యిటో నలిగి నిగ్గు తేలిపోవల్సిందే!

పరీక్షలు కానిచ్చిన తరువాత అతడ్ని స్ట్రెచర్ పైన వాల్చి వార్డుకి తీసుకెళ్ళి అరలీటరు పళ్ళరసం తాగించారు. మూడురకాల విటమిన్ బిళ్ళలు మింగించారు. దిండుని ఎత్తుగా నిల్పి దానికి ఆనుకునేలా పడుకోబెట్టారు. చెరొకవేపూ ఇద్దరు నర్సులు యథాస్థానాన కూర్చున్నారు నిరంతర నిర్నిద్రరకు ప్రతిరూపాల్లా. వారిలో ఒకరు భారతీయ వనిత, మరొకరు బహుళ జాతి మెడిసిన్ కంపెనీకి చెందిన కెనడా యువతి. ఇద్దరూ ఆధునిక వైద్యశాస్త్రంలో అత్యున్నతమైన ట్రైనింగు తీసుకున్నవాళ్ళు. వివిధ ప్రాంతాల ల్యాబ్‌లలో పనిచేసి అపారమైన అనుభవాన్ని సముపార్జించుకున్న వాళ్ళు. నిండు యవ్వనవతులు. బాయ్ ఫ్రెండ్స్‌తో కలిసి యవ్వనపు పొంగున మదన మేఘాల మధ్య మోహనకర ముచ్చట్లలో తేలియాడవలసిన వాళ్ళు. కాని ఇప్పుడు- ఇక్కడ అతడి ప్రత్యేక వ్యాధిగ్రస్త గదిలో క్షణమాత్రమూ కనురెప్పలు మూయకుండా- చెదరకుండా కూర్చున్నారు - ఉచ్ఛ్వాస నిశ్వాసాలలోని ఎగుడు దిగుడుల్ని గమనిస్తూ- శారీరక మార్పుల్ని నమోదు చేసుకుంటూ. ల్యాబరేటరీ చీఫ్‌కి వాళ్ళిరువురూ మూడేసి గంటలకొకసారి నివేదికలు సమర్పించాలి. ఎప్పటికప్పుడు ఆదేశాలందుకోవాలి.

కళ్ళు మూసుకున్న ప్రహ్లాదు మనసు ఆలోచనా రెక్కలపై వాలి, బ్రహ్మపుత్ర దాటి వాన వెల్లువకు మారుపేరైన చిరపుంజి వేపు తీసుకెళ్ళింది. ఇక్కడ అంతెత్తు వాన వెల్లువ ఎలా సంభవిస్తుంది. రెండు దిశల గాలులు- ఒకటి బ్రహ్మపుత్ర లోయగుండా, మరొకటి మేఘాలయ ప్రాంతం మీదుగా వచ్చి కాశీ పర్వతంపైన కలుసుకొని ఫెళ్ళున ఢీకొంటాయి. అదాటుగా, వర్షాకాల మేఘాల్ని చెదరగొట్టి వాటి తడి గుండెల్ని ఒత్తిడితో పిండి ప్రళయ గర్జనతో భారీ వర్షాన్ని కురిపిస్తాయి. అయితే అతడి పరిస్థితి చిరపుంజి జలపాతం కంటే తీవ్రమైనది. నలువైపులా నాలుగు నిధాల రోగాలు తన శరీర పర్వతంపై ఢీకొని క్యాన్సర్ మహమ్మారిని సృష్టించాయి. మాటిమాటికీ ప్రయోగించిన కీమోథెరపీ వల్ల- రేడియో థెరపీ వల్ల శ్వేత రక్తకణాలు ఉడిగి అంతర్నిహిత వ్యాధి నిరోధక శక్తిని తరిగించింది. ఇప్పుడు వైద్య రంగంలోకి ప్రవేశపెట్టబోయే ఓ వినూత్న ఇమ్యునోథెరపీ సరాసరి లక్ష్యంవేపు దూసుకువెళ్ళి గురితప్పని మిస్సయిల్‌లా పనిచేస్తుందట. చుట్టుప్రక్కలున్న సంబంధం లేని అవయవాలను ఏమాత్రమూ ఎఫెక్టు చేయదట. ఇప్పటికే ఈ వినూత్న మెడికల్ మిస్సయిల్‌ని తెల్ల ఎలుకల్లోకి, బబూన్ కోతుల్లోకి ఎక్కించి ప్రయోగాలు జరిపారట. ఇప్పుడు మానవ జాతిపై పరిశోధనలు జరపడానికి ఉద్దేశించారు. అంతర్జాతీయ నియమానుసారం వివిధ ప్రాంతాలలో వివిద వాతావరణాలలో కడపటి ఊపిరి పీల్చుకోబోతూన్న కొందరు రోగగ్రస్థులపైన- వైద్యశాస్త్ర పురోగతి కోసం మరికొందరు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారిపైన- కట్టుదిట్టమైన ఒప్పందాల మేర ప్రయోగాలు కొనసాగించనారంభించారు.

ప్రయోగం విజయం అవుతుందో లేదో అన్న అంశాన్ని అటుంచి కొన్ని క్లినికల్ టెస్టులు ఎంతటి విషమ పర్యవసానాలను మోసుకొస్తాయంటే- మొత్తం మానవాకృతి మారిపోవచ్చు. టెస్టులకు లోనయిన మనిషి మృగధర చర్మంగా రూపం దాల్చవచ్చు. అప్పుడో ఇప్పుడో తొడిమ నుంచి రాలిపడబోయే ముదిరిన కాయ- ఎలా కోస్తేనేం- ఎక్కడ కోస్తేనేం! ఇప్పటికే రంగు మారిన శరీరం- జిహ్వా కోల్పోయిన నాలుక- ఇక పోయేదేముందని! మిగిలేదేముందని!

సూదుల పోట్లకు మత్తెక్కిన కళ్ళు ఊహల తేరుపై

కెక్కి రివ్వున నగర వీథుల్ని దాటి ముందుకు సాగి విప్పారాయి. సావిత్రి కొడుకూ, కూతుర్ని స్కూలుకి దిగబెట్టి, చెరొక టిఫిన్ బాక్సూ అందించి టీచర్ల వద్ద ఎలా మెసలాలో, క్లాసుమేట్స్‌తో ఎలా సర్దుకుపోవాలో బుద్ధిమతులు చెప్పి కాలేజీ వేపు సాగిపోతుంటూంది. భార్య రూపం మనసున మెదిలి అతడు లోతుగా నిట్టూర్చాడు. తండ్రి స్థితి పిల్లలకు తెలియనివ్వకుండా ఉందేందుకు ఆమె నానా అగచాట్లు పడుతుంటూంది. తన గురించి పిల్లలకేమి చెప్పి ఉంటుందో ఊహించ గలడు. ఎటో లాంగ్ టూరు పైన వెళ్ళిపోయుంటాడని నమ్మబలికి ఉంటుంది. కాని తను వెళ్ళబోయేది పై లోకాలకని వాళ్ళకెలా తెలుసు. ఆ రోజు తనను చూసి పోవడానికి వచ్చినప్పుడు సావిత్రి పిట్స్‌బర్గ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు కనుగొన్న ఓ వార్తను అందించింది. త్రిఫలచూర్ణ వైద్యానికి క్యాన్సర్‌ని నిరోధించే అద్భుత లక్షణాలున్నాయని యేనాడో ఆయుర్వేద వైద్యులు వెల్లడించిన వైనాన్ని పిట్స్‌బర్గ్ పరిశోధకులు నిర్ధారించారు. మెడకంటా మునిగిపోయిన తను మరో ప్రక్రియ వేపు చూపు మరల్చడం అసాధ్యమని ఆమెకు తెలియదు. అవునూ కాదూ అన్న ప్రసక్తికి పోకుండా అతడు కళ్ళు మిటకరిస్తూ మిన్నకుండిపోయాడు.

ప్రహ్లాద మనసు ఆలోచనా చారల్ని మరోమారు జల్లెడించింది. అసలు మరణం అంటే ఏమిటి? దాని పేరు విన్నంతనే మృత్యుగుహలోకి జొరబడినంతగా జనం ఎందుకు జడుసుకుంటారు. ఒకనాడు తప్పకుండా చేరబోయే శ్మశానవాటికలకు అతి దూరంగా ఎందుకు నివాసాలేర్పరచుకుంటారు. మరణం నిరంతర సంక్షోభ భూయిష్ఠమైన మానవజన్మకు ఓ విమోచనా మార్గం కాదా! ఎల్లలే లేని అనంత దిగంతాలకు అదొక అవిఘ్న అనాహూత ఆవాహనం కాదా! మహర్షి అనలేదూ– ఈ ప్రపంచంలో ఏదేని అత్యున్నత జీవనోత్సాహంతో ఎదురు చూడతగ్గది కొనియాడదగ్గది ఉన్నదంటే– అది మరణమొక్కటే అంటారాయన. మరణానికి అసలు నిర్వచనం ఏమిటి– తృటిలో అటు నుంచి ఇటు తల్లి స్తనం బిడ్డకు మార్చినంత సమయం– ఒక విరామ విలంచిత క్షణకాలం. ఒకవేపు నుంచి మరోవైపుకి వెళ్లే ఆ కొద్దిపాటి ప్రయాణ కాలానికి శిశువు శివమెత్తినట్టు కేరింతలు కొడ్తే ఎలా? అందుకే మరణాన్ని ప్రేమించమని– మరణమనే అమృతత్వంలో విలీనం కమ్మని విశ్వకవి ఉద్బోధిస్తాడు. పిలుపు వచ్చి

# స రి గ మ ప ద ని

## అందరికీ వందనాలు!

**ప**త్రిక–మన మాసపత్రిక దిగ్విజయంగా ఆరు సంవత్సరాలు పూర్తిచేసుకుని, నవంబర్ సంచికతో ఏడవ సంవత్సరంలో అడుగు పెడుతూంది.

సప్త వర్ణాలు కలిస్తే హరివిల్లు. సప్త స్వరాలు కలిస్తే సంగీత ఝరి. ఏడుకొండలు తెలుగువారి సిరి. సప్తపదీనం జీవితంలో మధుర ఘట్టం. మా రచయితల అభిమానం, పాఠకుల ఆదరం వెల కట్టలేనివి. ఈ అడుగుల వెనుక అదృశ్యంగా ఉండి ఆసరాగా నిలిచిన మహానుభావులు ఎందరో? అందరికీ వందనాలు. మన మాసపత్రిక జన్మదినం సత్యభామా విజయానికి ప్రతీకగా మనం అత్యుత్సాహంగా జరుపుకునే దీపావళి పర్వదినం సరిజోడుగా రావడం మరింత ఆనందం!

పత్రిక–మన మాసపత్రిక రెట్టించిన ఆనందంతో, రెట్టింపు సైజులో, అధిక పేజీలతో నవంబర్–2007 సంచిక దీపావళి + పుట్టిన రోజు ప్రత్యేక సంచికగా మీ ముందుకు రానున్నది. మీ కథలు, కవితలు, హాయిగా చదివించే వ్యాసాలు సకాలంలో పంపి, ప్రత్యేక సంచిక పేరు నిలపండి. రచనలు పంపే కవరు మీద "దీపావళి ప్రత్యేక సంచికకు" అని రాయండి. మీ విలువైన రచనలకు ఆ సంచికలో చోటు కల్పించలేకపోతే, తర్వాతి సంచికలలో సద్వినియోగం చేస్తాము. ఇలాంటి సందర్భాలను పెద్ద మనసుతో మీరు అర్థం చేసుకుంటారని మాకు తెలుసు, అయినా ప్రస్తావించడం మా బాధ్యత. పత్రికను యిన్నేళ్లుగా వర్ణవర్ణాలుగా తమ రచనలతో తీర్చిదిద్దుతున్న మా రచయితలు పత్రిక పుట్టిన రోజు సంచికను నవరస భరితం చేస్తారని ఆశిస్తున్నాము. మీ వెల లేని రచనలు పంపి, పత్రికను అక్షరాలా అమూల్యం చేయండి. మీ రచనలు అక్టోబరు 5వ తేదీ లోగా మాకు చేరాలని మనవి.

**చిరునామా:**

పత్రిక మన మాసపత్రిక
ప్లాట్ నెం: 103, నవ నిర్మాణ్ నగర్,
రోడ్ నెం. 71, జూబ్లీహిల్స్
హైదరాబాద్ - 500 033.

## శ్రావణ 'శని'వారం

శ్రావణ 'శని'వారం
చల్లని సాయం కాలం వేళ...
జోరువానలో
ఓలలాడిన నేలతల్లి...
మతిలేని
ఉన్మాదుల ఘాతుకానికి
ఒక్కసారిగా ఉలిక్కిపడింది!
వెచ్చటి రుధిర ధారల మాటున
దాక్కోవలసి వచ్చింది!
ఏ పాపం ఎరుగని
నలభై మందికి పైగా...
క్షణాల్లో మాంసపు ముద్దలుగా మారి
ఉగ్రవాదానికి నైవేద్యమయ్యారు!
మరో అరువది మందికి పైగా...
ఎర్రమందారాలై...
హాహాకారాలతో
ఆస్పత్రుల నాశ్రయించారు!
ఒకనాడు...
భాగ్యనగరంగా భాసిల్లిన హైదరాబాదు
నేడు...
బాంబుల మోతతో
భయానకంగా మారుతోంది!
మక్కామసీదు నెత్తుటి మడుగుగా మారి
వంద రోజులైనా... గడువక ముందే...
ముష్కరులు మరోసారి
పంజా విసరడానికి... కారణం
పాలకుల ఉదాసీన వైఖరే తప్ప
మరొకటి కాదు!
ఇకనైనా...
గాఢనిద్రలో సేదతీరుతున్న
నిఘా విభాగం మేల్కోవాలి.
ఎక్స్‌గ్రేషియాలతో
పబ్బం గడుపుతున్న ప్రభుత్వం
ఉగ్రవాదంపై...
ఉక్కుపాదం మోపాలి!
మారణహోమాన్ని అంతం చేయ...
పంతం పూనాలి!

—దాస్యం సేనాధిపతి

నప్పుడు వెర్రిచూపులు చూడకుండా నిత్యమూ సిద్ధంగా ఉండాలని ఆయన గానంతో మేల్కొల్పుతాడు.

అదెప్పుడెప్పుడో అతడు ఓ తత్వజ్ఞాని ప్రసంగం విన్నాడు. జీవితానికి గమ్యం నిర్దేశితం కాదు. అదొక ప్రయాణం - అలా పయనించేటప్పుడు గమ్యం గురించి తలపోయకుండా ఆనందంగా సాగిపోవాలి- ఆనంద యోగాన్ని అందుకుంటూ- ఆనందయోగాన్ని అనుభవిస్తూ! ఇంకొక చోట ఒక భౌతికశాస్త్రజ్ఞుడు- న్యూరోలజిస్టు- నిజంగా మానవస్మృతి శారీరక గూడులో లేదంటాడు. మానవ స్మృతి మానవ శరీరంతో సంబంధం లేకుండా శరీరాని కతీతంగా వ్యాపించి ఉంటుందంటాడు.

కాగా దేవుడ్ని చూశానన్న వారున్నారు. దేవుడి ఉనికిని గుర్తించానన్న వారున్నారు. కాని మృత్యువు ముఖంలోకి చూసొచ్చిన వారెవరైనా ఉన్నారా- ఉన్నారంటారు అటువంటివారు. అంతేకాదు, మృత్యు గవాక్షానికి దారి కూడా చూపించగలమంటున్నారు. వీరిలో కొందరు తీవ్ర రోగాన పడి అనంత లోకాలకు వెళ్ళి మరణానుభూతిని పొందిన మృత్యుంజయులు. వాస్తవానికి క్లినికల్ డెత్‌కి లోనయిన తరువాత కూడా వాళ్ళు మానవస్మృతి కోల్పోకుండా ఉన్నవారు- రేఖ రేఖా స్పష్టంగా తమ అనుభవాన్ని వివరిస్తూ సముద్ర హోరు వినడానికి అలవాటుపడ్డ నావికుడు- ఎక్కువ కాలం నేలపై నిలవలేక మళ్ళీ మళ్ళీ సముద్ర హోరుని ఆహ్వానించడానికి సముద్రం వేపు మరలుతుంటాడు. అదేవిధంగా ఒకసారి మృత్యులోకపు వాకిట వరకూ వెళ్లి- కొన్ని అనూహ్య కారణాల వల్ల ఇహలోకానికి మరలి వచ్చేసినవారు- మరోసారి ఆ మరణ గవాక్షం వేపు తరలిపోవాలని ఆరాటపడుతుంటారు. మరి ఆరాటం చూపించరూ! మనిషి జీవితకాలం ఎంతని- నూరు సంవత్సరాలు. అందులో సగటు ఆయుష్షు ఎంతని - అరవై అయిదుకి లోపే! ఇక చూపుకానని కలియుగ కాలప్రమాణం ఎంతని- నాలుగు లక్షల ముప్పై రెండువేల సంవత్సరాల నిడివి. సముద్ర ఉపరితలంలా పరచుకున్న ఈ కలియుగం ముందు ఒక జీవితకాలం బుడుక్కుమనే ఒక బుద్బుదమే కదా!

రెప్పపాటున చెప్పాలంటే మరణం జబ్బుపడ్డ వడలి పాతబడ్డ శరీరానికి వీడ్కోలు పలికి మానవాత్మకు అతి లాఘవంగా స్థానచలనం కలుగజేసే ఓ ఉన్నత ధార్మిక ప్రక్రియే కదా!

ఆలోచనల వడగండ్ల వర్షాన చిత్తుగా తడిసి అల

సిన ప్రహ్లాదు సతీమణి ముఖాన్ని మరోమారు మనో నేత్రం ముందుకు తెచ్చుకున్నాడు. క్లినికల్ ప్రయోగం విషయమై ఒప్పుదల పేపర్లు సంతకం చేయమన్నప్పుడు సావిత్రి రెండు చేతులూ వణికాయి. పెదవులు జడుసుకున్నాయి. మరిన్ని వివరాలు సేకరించేందుకు గొణుగుతూ జంకుతూ అడిగింది. ఆమె భయాందోళనల్ని కొట్టిపారేస్తూ- మొదట సంతకం చేయమన్నాడు- తరువాత విశదీకరిస్తానన్నాడు. విద్యాధికురాలు- కాలేజీలో లెక్చరరయిన సావిత్రి తనవేపు ఎంత బేలగా చూసిందని. ఆదినుండీ మగవాడు ఆడదానిపైనా- సున్నితమైన ఆమె మనోభావాలపైన- విత్ రీజన్ ఆర్ విశౌట్ రీజన్ - ఆధిపత్యం వహిస్తూనే ఉన్నాడు. ఆడది కూడా అలాగే సహిస్తూనే ఉంది. చివరకు మరణ క్షణాలను లెక్కిస్తున్నప్పుడు కూడా తన భార్యపైన అదే విధమైన- అమానుషమైన ఆధిపత్యాన్ని చూపించాడు. అంతరాత్మ చేసిన అలజడికి అతడు అదాటున తలెత్తి- "ఈ ధోరణి అనాగరికం- అమానుషం! ఈ ఆధిపత్యం మగవాడికెవరిచ్చారు?" అని గట్టిగా కసిగా అరవడానికి నోరు తెరిచాడు. కాని నోట మాట పెగల్లేదు. పలుకు గుండె లోతుల అట్టడుగునకు వెళ్ళిపోయింది. చేతితో సైగచేసి నర్సమ్మలిద్దరినీ పక్కకు పిలిచాడు. లాబరేటరీ చీఫ్‌కి వార్తను అందజేయమని చెప్పాడు.

○ ○ ○

ఆ రోజు రాత్రి కలలో ప్రహ్లాదుకి జడలా వేలాడే గెడ్డాన్ని మృదువుగా తడుముకుంటూ- మెడలో రుద్రాక్ష మాల వేసుకుని- చేతిన కమండలాన్ని పెట్టుకుని- పాదుకలు వేసుకున్న ఓ మునీశ్వరుడు కనిపించాడు. ఆయనకు ప్రత్యుత్థానం చేసి- "నా అనుమానాలు తీర్చి నాకు మార్గదర్శకం ఇవ్వగలరా?" అని అడిగాడు. మునీశ్వరులు అంగీకార సూచకంగా తలూపారు.

"మీరెవరు?"

"మెలకువను"

"మీరే కదూ యమధర్మరాజుకి సలహాలిచ్చే వైద్య శిఖామణులు!"

తలూపారాయన. "ఎటువంటి వ్యాధిగ్రస్తుడికైనా నిష్ఠతో ఆధ్యాత్మికతతో ధ్యానం చేస్తే స్వాస్థ్యం కలుగుతుంది కదూ!"

"తప్పకుండా!"

"అలా చేస్తే నాకు కూడా స్వాస్థ్యం కలుగుతుంది కదూ!"

"నువ్వు చేయలేదుగా- చేయని దానికోసం కలత చెందనేల?"

"మరొక ప్రశ్న చిత్తగించాలి. మీ వైద్య గ్రంథంలో మీరే కదూ సెలవిచ్చారు- మానవ శరీరంలోని చాలా అవయవాలు ఎన్నడూ స్థిర రూపంలో ఉండవని?"

మునీశ్వరులు అవునన్నారు.

"తలకేశంలా- వ్రేళ్ల గోరులా- లోపలి కాలేయంలా

## పేలుతున్న బాంబుల గుండెల్లో...

గుడి, బడి
పార్కులు, ప్రాంగణాలు...
ఇక, ఎక్కడికెళ్ళాలన్నా భయమే!
టిఫిన్ డబ్బా
కవరు సంచి, సూట్‌కేసూ...
ఇక, అన్నీ అనుమానాస్పదాలే!

దేవుడికి దండం పెట్టుకుని
గుండెను గుప్పిట్లో పట్టుకుని
పోయిన వస్తువునేదో వెతుక్కుంటున్నట్టు
బిత్తరి చూపులు వెంటేసుకునే
ఇక ముందు మనం రోడ్డెక్కాలి!

ఈ ప్రేలుళ్ళ వెనుక
ఏ సంబంధమూ లేనోళ్ళం
కా'రణాలు' విశ్లేషించలేని సామాన్యులం
తెగిపడ్డ తల
విడిపడ్డ మొండెం
నుజ్జునుజ్జయిన గుండెలాగానే
ఇప్పుడు మనం...!
విలవిలా కొట్టుకుంటున్నాం
కళవెలా ఉడుకుతున్నాం
మనల్ని మనమే సముదాయించుకుంటున్నాం
భయం వీడి
ఇక మనం బంతితోనే బయటకు రావాలి
అమాయకుల్ని బలిపెట్టే నీచపుటెత్తుల్ని
ఆధిపత్యానికై అంగలార్చే దౌష్ట్యపు నీతుల్ని
గురిపెట్టి కొట్టి సరికొత్త పనికి
కల్మషం లేని ఖాళీ గుండెల్నే
ఇక మనం ఆయుధాలుగా మలవాలి.
ప్రేలుతున్న బాంబుల గుండెల్లో
ప్రేమ పూలు విచ్చుకునేలా చేయాలి
ఇక మనం బయటకు రావాలి.

-ఏలేశ్వరం వెంకటేశ్

అవయవాలు పెరిగి పాతబడి నిశ్శబ్ద నిష్క్రాంతానికి లోనవుతుంటాయని కూడా సెలవిచ్చారు కదూ!"

"ఇందులో సందేహమేల?"

"ఇప్పుడు నేను మరొక ప్రశ్న వేస్తాను- సెలవిస్తారా?"

"నువ్వు ప్రశ్నలు వేస్తూనే ఉన్నావు- నేను వింటూనే ఉన్నాను. కానివ్వు"

"వైద్య సిద్ధాంతం అలాగున్నప్పుడు- అలా పలు అవయవాలు పెరిగి పాతబడి వాటిలోని శకలాలు నిష్క్రాంతానికి లోనవుతున్నప్పుడు- మనిషిలోని రోగాలు కూడా అలా నిత్యకర్మలా నిష్క్రాంతమైన అవయవ శకలాలతో బాటు వదలి వీడిపోవాలి కదా! పెరిగి పాతబడ్డ అవయవ శకలాలు మాత్రం వెడలిపోతున్నాయి- కాని వాటిలో ఇమిడి ఉన్న వ్యాధి కణాలు మాత్రం కదలికలేని జడ పదార్థాల్లా ఎందుకు మిగిలిపోతున్నాయి స్వామీ!"

ఈసారి మునీశ్వరుల గెడ్డం మాటున నవ్వు కదలింది. కొన్ని క్షణాలు అరమోద్పు కళ్ళతో నిశ్శబ్దంగా నిల్చున్నారు. "చెప్తాను. యోగనిష్ఠలో అత్యున్నతమైన భాగం ప్రాణాయామం. ప్రాణాయామం ప్రాణానికి ఊపిరి పోస్తుంది. ఉత్తేజం ఇస్తుంది. ఎప్పుడని? దానిని సక్రమంగా, సజావుగా అభ్యసిస్తున్నప్పుడే! సంపూర్ణ సక్రమ యోగాభ్యాసం చేస్తున్నప్పుడే మనసూ, శరీరమూ ఏకమై కలవగలవు. ఇదొక ఉన్నతమైన యోగ లక్షణం. ఈ యోగాన్ని ఆధ్యాత్మికతతో జోడించి ముందుకు సాగినప్పుడు శరీరంలోని అన్ని అవయవాలపైనా అద్వితీయమైన ప్రభావం వ్యాపిస్తుంది. చిత్తార్ద్ర సాంత్వన కలుగుతుంది. అంతేకాదు- రోగ నివారణ కోసం స్వీకరించిన ఔషధాలు ఈ సాంత్వన స్థితిలో మిక్కిలి శక్తివంతంగా పనిచేస్తాయి.

ఇక అనునిత్యం నిష్క్రాంతకు లోనవుతూన్న ఆ యవక శకలాలతో బాటు వ్యాధులు కూడా వాటితో బాటు ఎందుకు నిష్క్రాంతమవడంలేదన్నదే కదూ నీ అనుమానం. అలా జరగకపోవడానికి కారణం మరెవ్వరో కాదు- నువ్వే!" ప్రహ్లాద బెంబేలు పడుతూ "నేనా?" అన్నాడు.

"అవును- ముమ్మాటికీ నువ్వే- ప్రకృతిరీత్యా అనునిత్యం మనసు కూడా జ్ఞాపకాల శకలాలను వీడి కొత్తగా కొంగొత్తగా రూపు సంతరించుకోవడానికి ఉబలాటపడుతూనే ఉంటుంది. కానీ ఒకనాటి పాత మనసుని పలు దశల జ్ఞాపకాల ఉచ్చుల్లో బిగించి- దానిని అట్టే పట్టుకుని, పదిల పర్చుకుని ముందుకు సాగనివ్వకుండా మార్పు చెందనివ్వకుండా చేస్తున్నది నువ్వే! మనసున స్వచ్ఛత నింపుకొని దానికి స్వేచ్ఛనిస్తే తప్పకుండా జ్ఞాపక శకలాలు నిష్క్రాంతకు లోనవుతాయి. మనసు కొత్తదనం సంతరించుకుంటుంది. పుచ్చిపోయిన పాడు జ్ఞాపకాలతో మనసుని మారనివ్వవు. శరీర క్షేత్రం నుంచి రోగ క్షణాలను తొలగనివ్వవు. జీవన రహస్యాన్ని తెలుసుకున్నావు కదూ!"

ఉలిక్కిపడుతూ కళ్ళు తెరిచాడు ప్రహ్లాదు. మునీశ్వరుడు ఎదుట లేదు. అతడికి ఇరువైపులా నర్సులు

## మనస్సే అద్దం

నీ ముఖం నీకు చూపలేనంత మాత్రాన
అది అద్దం కాదనుకోకు
అది మనస్సనే అద్దం!
నీ ముఖం బాహ్యం! నీ మనస్సు అంతర్గతం
అద్దం విరిగి ముక్కలైతే అతుక్కోదు!
మనస్సు కూడా అంతే! అందుకే నీ మనస్సు కూడా
ఓ అద్దం!
నీ మనస్సనే అద్దంలో మాలిన్యం చేరనీయకు
రోజూ దంతధావనం చేసినట్లు, నీ మనస్సు
మాలిన్యాన్ని శుభ్రపరచుకో!
మాలిన్యం లేని మనస్సు ముఖం ద్వారా
ప్రకాశిస్తుంది!
నీ మనస్సు ఇతరులకూ నీకూ కనపడదు
కాని, నీ మనస్సు కనపడని, చూపలేని అద్దం
అద్దంలా నునుపుగా స్వచ్ఛంగా ఉంచుకో.

## కాకులే మేలు!

నా అవసరం ఎవ్వరికీ లేని నేను
ఏకాకినైపోయాను
నా అంతరంగం ఓ కాకి గ్రహించింది కాబోలు!
నా ముందు వాలి 'కావు కావు' అంది
'నువు కాకివి కావు!' అని చెప్పినట్లయింది
అవును నిజమే! ఓ కాకి చనిపోతే,
కనీసం వంద కాకులైనా వస్తాయ్!
బ్రతికుండగానే నా దగ్గరకి రాని
మనుషులు, నా చావు తరవాత వస్తారా!
మరి కాకితో నాకు సామీప్యమేమిటి?

-భమిడిపాటి సోమయాజి

మాత్రమే ఉన్నారు. చెరొక కుర్చీలో కూర్చొని ఏవో నోట్సు వ్రాసుకుంటూ.

○ ○ ○

పూజా గదిలో సావిత్రి కలశంలో రాగిపైసతో బాటు రవంత పెరుగు, పాలు, నెయ్యి, కుంకుమ, పసుపులు వేసి, పీటపై కుదురుగా ఉంచి- దానిపై వరలక్ష్మీదేవి ప్రతిమ నుంచి- పట్టుగుడ్డతో కుట్టిన పరికిణి చుట్టి- చేతులు జోడించింది. లక్ష్మీదేవి అష్టోత్తరం చదివింది- "పద్మాసనే పద్మకరే సర్వ లోకైక పూజితే- నారాయణ ప్రియే దేవీ సుప్రీతాభవ సర్వదా..." అప్పుడామె ధ్యాననిష్ఠకు అంతరాయం కలిగిస్తూ డోర్ బెల్ కిర్రున మోగింది. ఇప్పుడెవరు చెప్మా- అనుకుంటూ ఆమె అప్రయత్నంగా కళ్ళు విప్పింది. నెల రోజుల ముందు ప్రక్క వాటాలోకి చేరిన పార్వతి చెంగున లేచి వెళ్ళి, పీపింగ్ రంధ్రం గుండా చూసి వచ్చి- "ఎవరో అపరిచిత వ్యక్తిలాగున్నా రక్కయ్యా- లోపలకు పిలిచేదా?" అని అడిగింది.

"ఇప్పుడా- ఎవరో సేల్స్ ఎగ్జిక్యూటివ్ అయుంటాడు. తర్వాత..." అని అర్థోక్తిలో ఆగిపోయి- ఏమనుకుందో ఏమో- "ఉండు- నేను చూస్తాను" అంటూ వడివడిగా వెళ్ళి తలుపు తీసింది. కొన్ని క్షణాలు నిశ్చేష్టురాలై నిల్చుండిపోయి- "మీరా ఇప్పుడా? రావచ్చా?" అని విస్తుపోతూ అడిగింది.

అప్పుడక్కడకు చేరుకున్న పార్వతి అడ్డుగా వచ్చి- "ఎవరండీ మీరు- వ్రతం చేసుకుంటున్నప్పుడు వచ్చారు. ఇంట్లో మగవారెవరూ లేరు. తరువాత వస్తారూ" అంది.

మాసిన గెడ్డం మాటున దరహాసాన్ని కప్పిపుచ్చుకుంటూ గడప దాటి వచ్చి, సావిత్రి జబ్బ పట్టుకుని లోపలకు నడిపించాడు.

"ఈయన మావారు" సావిత్రి విస్మయాన్ని పారద్రోలుతూ అంది సావిత్రి.

షాక్ తిన్నట్టయింది పార్వతికి. "అదేంటి అక్కయ్యా! మీరన్నారుగా మీ మిస్టర్‌గారు చాలా సీరియస్‌గా ఉన్నారని. పిల్లలకు కూడా తెలియనివ్వలేదని."

సావిత్రి తలూపింది. విషయాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ- "సారీ సారీ! ఏమనుకోకండి" అంటూ బయటకు నడిచింది పార్వతి.

"వాయనాలూ తీరాలూ ఇవ్వలేదుగా- తరవాత పిలుస్తాను. అమ్మను కూడా రమ్మను" అని ఆమెను సాగనంపి భర్త ప్రక్కన సోఫాలో కూర్చుంది సావిత్రి.

## రాత్రి

రాత్రి అందరూ
కొత్త జీవితాన్ని తొడుక్కుంటారు
నేను మాత్రం
పాత జీవితాన్ని
తిరగ రాసుకుంటాను

## కల

కల అంటే భయం
అది నన్ను
అందమైన అగాధాల్లోకి
తోసేస్తుందని!

## బతుకు

లోకంలో
బతకటం తెలికే
జీవించటమే
కష్టం

## మరణం

నిజానికి
నేనెప్పుడో మరణించాను
నా శరీరాన్ని
వీళ్ళు కాల్చేస్తారు

-డా॥ సి. భవానీదేవి

ఆనవాలు పట్టలేనంతగా మారిపోయిన భర్త వాలకం చూసి ఆమె కనుకొలకుల్లో కన్నీరు ఉబికింది.

"భయపడకు- నాకేమీ అవదులే- క్రింద లేబరేటరీ అసిస్టెంటున్నాడు. మళ్లీ వాళ్లే నన్ను తీసుకెళ్తారులే భద్రంగా- పిల్లలేరి? కనిపించడంలేదు."

ఆమె బదులివ్వలేదు. కొట్టుకుంటూన్న గుండెను అదుముకొని ఊపిరి ఎగదీసుకోవడానికి శ్రమ పడుతుందామె.

అతడు భార్య భుజాలను కుదుపుతూ మళ్ళీ అడిగాడు- పిల్లలేరని.

"స్కూలు వాళ్లు లక్ష్మీదేవి గుడికి తీసుకెళ్లి అక్కడ్నించి బాసర సరస్వతీ దేవి దర్శనం చేయించి అటు ఎక్స్‌కర్షన్ తీసుకెళ్తామన్నారు. స్పెషల్ టూరిజం బస్సు ఏర్పాటు చేశారు."

ప్రహ్లాదు తలూపాడు కానీ ఏమీ అనలేదు. అన్య మనస్కుడై లేచాడు. అంతలో ఏదో జ్ఞాపకం వచ్చిన దానిలా అదాటున లేచి వెళ్ళి మంచినీళ్ళ గ్లాసుతో వచ్చింది.

"బయట నేనేదీ తీసుకోకూడదన్న షరతుపైనే నన్నిక్కడకు రానిచ్చారు. బయట గాలి కూడా నన్ను తాకకూడదట" అంటూ అతను మంచినీళ్లు కొంచెం చప్పరించి లోపలి గదివేపు నడిచాడు. చెవిపోగులు పెట్టుకుని, నుదుట నిలువు నామం దిద్దుకుని గతించిన కాలం నుంచి తొంగిచూస్తున్న తండ్రి ఫొటోని– ఆయన పక్కనే చీరె చెంగు కప్పుకుని నిండు ముత్తయిదువులా నవ్వుతూ నిల్చున్న తల్లి ఛాయను ఓసారి ఆప్యాయంగా తడిమి నేలన వంగి సాష్టాంగ దండ ప్రమాణం చేశాడు. మొదటి స్వతంత్ర దినం– ఆగస్టు 15, 1947 షూటింగు మధ్యలో సమయం దొరకపుచ్చుకుని జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న చిత్తూరు నాగయ్య తదితర యూనిట్ సభ్యుల గ్రూపు ఫొటో వైపు తేరిపార చూశాడు. కాసేపు తరవాత ఇటువేపు తలతిప్పి చూశాడు. స్కూలు రోజుల్లో బహుభక్తి ప్రపత్తులతో భరతనాట్యం నేర్చుకున్న సావిత్రి– సింహ నందిని నాట్యం చేస్తూ పాదాల కదలికలతో అపూర్వ లేఖనం ఆవిష్కరిస్తూన్న సుందర భంగిమ ఆ ఫొటో. అతడ్ని ప్రేమించి– అతడింటి యిల్లాలయి ఇద్దరు బిడ్డలకు తల్లిగా మిగిలిపోయింది. తన కష్టాల చట్రంలో చిక్కుకుని ఉద్యోగ సద్యోగాలకు బందీగా మారింది. ఆమెను వరప్రసాదం వంటి నృత్యకళ నుంచి దూరం చేశాడు. అంతటి గాథ నిశ్శబ్ద ధారల్ని భరించలేనట్టు ఆమె భర్త చేతిని అందిపుచ్చుకుని పూజాగదిలోకి తీసుకెళ్లి నుదుట కుంకుమ బొట్టు దిద్ది అతడ్ని గట్టిగా గుండెకు హత్తుకుంది. అప్పుడతని మనసున ఓ జ్ఞాప కపు ఉల్క చటుక్కున మెరిసింది. పెళ్ళి కొత్తలో అదుపు లేని కోర్కెల ప్రకంపనతో సందర్భ శుద్ధి లేకుండా సావిత్రిని తహతహతో తాకేవాడు. ఆమె వారించ బోయేది. కాని తను వినే స్థితిలో ఉంటేనే కదా! చివరకు అన్నెం పున్నెం ఎరుగని సావిత్రి అమ్మచేత చీవాట్లు తినేది. ఆ తియ్యటి కమ్మటి రోజులు ఇక రావు కదూ! కొన్నాళ్ళ తరవాత– క్లినికల్ టెస్టులకు లోనయిన తరవాత అసలు జ్ఞాపకాలే మిగలవేమో!

ఆమె కళ్లు చిమ్ముతున్న కన్నీరు అతని షర్టుని తడిపేస్తోంది. అతడొకసారి దీర్ఘంగా నిట్టూర్చి విపరీత మైన అలుపుకి ఆయాసపడుతూ "మంచి రోజే ఇంటికి వచ్చానన్నమాట!" అనుకుంటూ భార్యను విడిపించు కుని పెరట్లోకి నడిచాడు. వింతైన పులకరింతతో తన్మయత్వం చెందుతూ చూశాడు. దైవ పుష్పం– బ్రహ్మకమలం హృదయాన్ని విప్పినట్టు విచ్చుకుంది. బాగున్న రోజుల్లో సావిత్రి దానిని కాశ్మీరం నుంచి తెచ్చుకుంది. అతడికి తెలిసి ఈ భూమండలాన రెండు విచిత్రమైన పుష్పాలున్నాయి. ఒకటి కురుంజి పుష్పం – పన్నెండు సంవత్సరాల కొక్కమారే పుష్పిస్తుంది. ఇక రెండవది బ్రహ్మకమలం – శ్రావణమాస పౌర్ణ మిలో మాత్రం విచ్చుకుంటుంది. ఒకానొకప్పుడు ఇరుగు పొరుగు నుంచి ఎంతమంది వచ్చేవారని– ఈ దైవ పుష్పాన్ని చూసి తరించడానికి. మెల్లమెల్లగ జీవన సౌందర్యాన్ని కోల్పోయిన తను ఇక ఈ దైవపుష్ప వికసిత సౌందర్యాన్ని చూడలేడేమో!

భార్యతో పాటు లోపలకు వచ్చి కూర్చున్న ప్రహ్లాదు భార్య ముఖంలోకి చూస్తూ ఏదో అర్జంటు పనిపైన వెళ్లేవాడిలా అన్నాడు– "మరికొద్ది సేపట్లో వాళ్ళు నా కోసం వచ్చేటట్టున్నారు. నీతో ఓ ముఖ్యమైన విషయం చెప్పిపోవడానికి వచ్చాను."

"ఆఖరి మాట కాదు కదా!" అతడు నివ్వెరపాటుతో చూశాడు.

"ఆశ్చర్యంతో చూడబోకండి. ఆ మాట ఏమిటో నాకు తెలుసండి. పిల్లల్ని భద్రంగా చూసుకోమంటారు. మీ కోసం దిగులుపడి నా సుఖ సంతోషాలను దూరం చేసుకోకంటారు. మీపైన ప్రయోగించబోయే క్లినికల్ టెస్టుగాని బెడిసి కొడితే మెడిసిన్ కంపెనీ వాళ్ళు, ల్యాబ్ యూనిట్ వాళ్ళు కలసి కనీస మొత్తం చేతికందజేస్తారని భరోసా ఇవ్వడానికి వచ్చారు. అంతేకదూ!"

అతనేమీ అనలేదు. గోడవేపు చూపులు వాల్చి కూర్చున్నాడు. గుండెపైన సమ్మెట పోటు తగులుతున్నట్టు ఉక్కిరి బిక్కిరి అవుతూ ఊపిరి అందుకోవడానికి శ్రమపడుతున్నాడు. "ఒకటి చెప్పాలని ఉంది" అన్నాడు.

"ప్రతి తెలుగింటి గృహిణి పసుపూ కుంకుమలతో భర్త చేతిలో కళ్ళు మూయాలని కోరుకుంటుంది. మరి నా గతి చూశారా– నాకు స్వయంగా చెప్పి, నా ముందే మృత్యుగవాక్షం వేపు అదురు బెదురూ లేకుండా వెడలిపోతున్నాడు నా భర్త. ఇటువంటి పరిస్థితి నా శత్రువుకి కూడా రాకూడదు. అయినా తెలియక అడుగుతాను– రోగం ఎటువంటిదైనా కావచ్చు– అది ముదిరిన వ్యాధే కావచ్చు– మీ జీవిత కాలం ఇక సంవత్సరమేనని తీర్మానించడానికి వాళ్లెవరండీ! వాళ్ళు

మేధావులే కావచ్చు- వైద్యశాస్త్రజ్ఞులే కావచ్చు- రేపు వాళ్ళ ప్రాణాలెలా పోతాయో వాళ్ళకే తెలియనప్పుడు- ఎదుటివారి ప్రాణాలు ఫలానా గడువు లోపల గాలిలోకి ఎగిరి పోతాయని చెప్పే అధికారం వాళ్ళకెవరిచ్చా రండి?"

"వన్ మినిట్- మంచి రోజు- దుఃఖం, ఉక్రోషం కొంచెం ఆపుకో సావిత్రీ! అక్కడి వైద్య నిపుణులు మనకు శత్రువులు మాత్రం కాదుగా! అటు చూసినా- ఇటు చూసినా నువ్వనుకున్నట్టు నేనుండబోయేది సంవత్సరం కాదు- ఆరు నెల్లలోపే! నువ్వు నలువైపులా నా కోసం ఎన్ని అప్పులు చేయడానికి సిద్ధపడ్డా- ఇంతకంటే హోల్‌సమ్ ట్రీట్‌మెంట్ ఇచ్చేంత స్తోమత నీకు లేదు. ఇదే నా జీవితంలో ఆఖరి ప్రయత్నం- చరమాంక దశ. శ్రీకృష్ణ పరమాత్ముడి మాటల్లో చెప్పా లంటే ఈ అవస్థ దాదాపు అర్జునుడికి వాటిల్లిన పరిస్థితి వంటిదే! నువ్వు యుద్ధం చేసే తీరాలి అర్జునా! ఎందు కంటే క్షత్రియుడుగా యుద్ధం చేయడం, ధర్మాన్ని కాపా డటం నీ కర్తవ్యం. క్షత్రియుడు మరణాన్ని ఎదుర్కోవడం జీవిత ప్రయాణంలో ఒక అంతర్భాగం. ఇలా యుద్ధం చేసేటప్పుడు నువ్వు ఓడిపోయావే అనుకో- పర్వాలేదు. నీకు వీరస్వర్గం లభిస్తుంది. ఒకవేళ పెద్దల ఆశీస్సుల వల్ల యుద్ధభూమిలో విజయ దుందుభి మ్రోగించావే అనుకో- ఈ ప్రపంచమే ముకుళిత హస్తాలతో నీ చెంత చేరి నీ పాదాలకు ప్రణమిల్లుతుంది. అదీ కాకుండా- ఇదీ లేకుండా నువ్వు వెన్నెముక చూపిస్తూ వెనుదిరిగావే అనుకో- నువ్వు నీ కర్తవ్యాన్ని విస్మరించిన వాడివవుతావు. నా కోపానికి గురవుతావు విన్నావు కదూ- నా విషయంలో నా కర్తవ్యాన్ని నన్ను చేయ నియ్యి సావిత్రీ!"

"అలాగే! మాటవరసకి మీ మాటల్లో వాస్తవం ఉందనుకోండి. మరి ఇన్నాళ్ళూ ఇన్ని దేవుళ్ళను- ఇన్ని దేవతల్ని కొలుస్తున్నాం కదా- మీరు ఆరునెలల తరవాత కూడా జీవించగలరన్న నమ్మకం కలగడం లేదా? దైవశక్తిలో నమ్మకం కుదరడంలేదా?"

"అవును- నేను జీవించగలనన్న నమ్మకంతోనే వచ్చానిక్కడకు. ఆ నమ్మకంతోనే నిన్ను చూసిపోవ డానికి- నీకు ధైర్యం చెప్పిపోవడానికి వచ్చాను. కాని నాకేర్పడ్డ ఆ నమ్మకం కేవలం దైవభక్తి వల్ల వచ్చింది కాదు. ఎప్పుడైనా ఏదైనా పుణ్యకార్యం చేసుంటే- ఆ పుణ్యకార్యం వల్ల ఏదైనా అద్భుతం జరిగితే నేను బ్రతికి బట్టకట్టగలగాలి. జ్ఞానంతో బుద్ధి శుభ్రపడుతుంది.

## మళ్ళీ అక్టోబర్... 2

**బా**పూ... ఏంటయ్యా ఆ చూపు..
అరవయ్యేళ్ళ స్వాతంత్ర్యాన్ని చూశా!?
నువ్వే కత్రుచ్చుకు తరిమికొట్టిన 'విదేశీ'ని
ఎర్రతివాచీ పరచి మరీ స్వాగతిస్తున్నామనా!?
నువ్వే రక్షగా ఇచ్చిన అహింసా కవచం
తీవ్రవాదపు తూటాలతో.../ జల్లెడలా మారిందనా?
ఒంటిని నిండుగా కప్పే బట్టలేక
సిగ్గుతో చితికిపోయే ఆడపడుచుని చూసి... చలించి
ఏకవస్త్రంతో జీవితాంతం గడిపి...
బట్టలు బరువై... సిగ్గుని నిగ్గదీసి... నిలదీసి
అదీ ఓ హక్కంటూ దర్జాగా తిరగేస్తున్న
మా యువతని చూసా!?
కంగారుపడకు... కలత చెందకు బాపూ...
బక్కచిక్కిన పేదరికపు దేహాల మీంచి
అభివృద్ధి గ్రాపు ఎలా దూసుకుపోతోందో చూడు...
రైతుల ఆత్మహత్యల, ఆకలి చావుల సాక్షిగా...
ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో నువ్ కలలుగన్న
భారతం ఎలా పరుగులు తీస్తోందో చూడు...
పేదరికానికి పరిష్కారం లేని
అభివృద్ధి ఏంటా! అని విస్తుపోకు బాపూ...
ఆర్థికవేత్త అమర్త్యసేనూ అదే అంటాడు
నువ్ ఆట్టే... ఇవన్నీ పట్టించుకోకు బాపూ...
అభివృద్ధి గణాంకాల్లో అన్నీ సర్దుకుంటాయ్...
నువ్వేం కలవరపడకు బాపూ...
అయినా... / అక్టోబర్ రెండంటే
ఓ రోజు సెలవని సంబరపడేవేళ
నువ్వెందుకు దివినుండి భువికొచ్చి
మా జీవితాల్లోకి తొంగిచూడ్డం?
దిగులు పడ్డం? / నిన్ను తలచుకోవడం
నీ ఆశయాలకి పునరంకితమవడం
సర్వమత ప్రార్థనలు జరపడం
అన్నీ తంతునుగా జరిగేవే
నువ్ దయచేసి మళ్ళీ... మళ్ళీ రాకు బాపూ...
మా బాధలేవో మేం పడతాం...
నిజమే పలకాలంటావ్...
నిజం నిజంగా నిష్ఠూరమే బాపూ...
కళ్ళూ... చెవులూ... నోరు
మూసుకున్నాపోవాలనిపిస్తోంది కదూ...
అదే నయం బాపూ... /మమ్మల్ని క్షమించు బాపూ...
మమ్మల్ని క్షమించు. —శ్రీనివాసరాజు

దానంతో ధనం పవిత్రమవుతుంది. ధర్మకార్యం వల్ల- కేవలం నిస్వార్థపూరితమైన ధర్మకార్యం వల్లనే పుణ్యం పుట్టుకొస్తుంది."

"అటువంటివి మీరెన్నో చేస్తున్నారుగా!"

అది విని అతడు బలంగా తల విదిలించాడు. "ఏదో ఒకటి- ఎంతో కొంత ఎదురు చూసి చేసినది ధర్మకార్యం అనిపించుకోదు. అటువంటి కార్యకారణ సిద్ధి కోసం చేసిన ధర్మకార్యం నుంచి పుణ్యం లభించదు. నేను పూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడు- హోదాతో విరాజిల్లినప్పుడు నేను కొన్ని చేశానన్నావు- నిజమే! కాని వాటిని ఎలాగని- ఎందుకని చేశాను- పేరు పత్రికల్లో రావడానికి- నలుగురి ముందు నా గొప్ప తనాన్ని దండోరా వేయించుకోవడానికి చేసినవి. ఇన్‌కమ్ టాక్సు లెక్కల్లో కలిసి రావడానికి చేసినవవి. కాని నా జీవిత భాగస్వామినిగా నువ్వలా చేయవు- చేయలేదు."

సావిత్రి కళ్ళు పెద్దవి చేసి- "నేను నిస్వార్థ చింతనతో ధర్మకార్యం చేశానా- దానివల్ల పుణ్యఫలం సంపాదించానా! అదెప్పుడండీ!" అంది.

"జ్ఞాపకం తెచ్చుకో నీకే తెలుస్తుంది"

"మీరు కలగాని కనడం లేదు కదా?"

"ఇది కలకాదు కాబట్టి- నాలో సగంగా నువ్వు ధర్మకార్యం చేశావు కాబట్టి- నేనీనాడు మరణ ద్వారం వద్ద నిస్సహాయంగా నిల్చున్నప్పుడు నాకు నువ్వు జ్ఞప్తికి వచ్చావు- నువ్వు మాత్రమే జ్ఞప్తికి వచ్చావు. ఆ రోజు జరిగిన సంఘటన నేను జ్ఞప్తికి తెస్తున్నాను. అబ్బాయికి నాలుగు నెల్లప్పుడు- నిన్ను మా ఫ్రెండు పెళ్ళికి బయల్దేరదీశాను- నిన్ను బ్రతిమాలి, బామాలి, ఒప్పించి అమలాపురం ట్రైనెక్కించాను."

"అవునండి- ఇప్పుడు జ్ఞప్తికి వస్తుందండీ!"

"అప్పుడేమయింది- పొడవాటి టన్నెల్ దాటుతున్నప్పుడు- ఎవరో దుండగులు ఫిష్ ప్లేట్లు తీసేయడాన ట్రైను పట్టా తప్పింది. బండి కొండచిలువలా మెలికలు తిరిగింది. మనం ఉన్న బోగీకి అంతగా రాపిడి తగలక పోవడాన మనం క్రిందకు దిగగలిగాం. అటుచూస్తే- ఇద్దరు బాలింతరాండ్రు మెడ తిరిగి, నడుం విరిగి మృతజీవులై పడున్నారు. వాళ్ళ పిల్లకూనలిద్దరూ అంతెత్తున యెగిరిపడి ఎండు గడ్డి వాముపై పడున్నారు. గుక్క తిప్పుకోకుండా ఏడుస్తున్నారు పసిపిల్లలిద్దరూ. చీకటి క్రమ్ముకుంటూన్న ఆవేళ దూరాన అడవి గేదెల అరుపులు తప్ప ఒక్క మనిషి జాడ కానరాలేదు. అంతటి ఘోరమైన షాక్ నుంచి తేరుకుని నువ్వు చేసిన మొదటి పనేవిటో తెలుసా- పేగుముడి కూడా పూర్తిగా తెగని నా బిడ్డను నాకందిచ్చి- ఎవరో ఎక్కడ్నించో ఆదేశించినట్టు మైలపడతానన్న దిగులు గాని- కుల మత ప్రసక్తులు గాని లేకుండా ఆ ఇద్దరు పసికూనల్నీ చెరొక చేతా అందుకుని- అక్కడికేదో గత జన్మ బంధం ఉన్నట్టు ఇద్దరికీ ఒకేసారి నీ పాలిండ్లు అందించావు. ఆ పసికూనల బాధ చూసి ఎంతగా చలించావంటే- నీ సొంత బిడ్డను కూడా మరిచావు. దీనినే ధర్మకార్యం అంటారు. ఇటువంటి ధర్మకార్యం వల్లనే మానవ జన్మకు పుణ్యఫలం లభిస్తుంది. ఈ పుణ్యఫలం ఎంతటి శక్తివంతమైనదంటే- నేలలోకి కూరుకుపోయిన రథచక్రాన్ని పైకెత్తలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు కూడా- అర్జునుడు శ్రీకృష్ణుడూ కలసి కూడా కర్ణుడిని చంపలేకపోయారు. అందుకోసమే నేనిప్పుడిక్కడకు వచ్చాను. అర్థం అయింది కదూ!" అని ప్రహ్లాదు అక్కడ్నించి కదిలాడు.

ఆమె అతణ్ణి వెన్నంటి నడుస్తూ అర్థం కానట్టు తల అడ్డంగా తిప్పింది. "ఇంకా అర్థం కాలేదా?"

"ఊఁ హుఁ" అందామె.

"నన్ను కాపాడేందుకు దైవశక్తి ముందుకు రాక పోవచ్చు. నాకున్న దైవనమ్మకం నన్ను గట్టెక్కించ లేకపోవచ్చు. కాని నేనెదుర్కోబోయే ఈ అగ్నిపరీక్షలో నేను బ్రతికి బట్టకట్టగలగాలంటే నీ పుణ్యఫలమే నన్ను కాపాడగలగాలి. నీ పుణ్యఫలమే నా ఇద్దరి బిడ్డల్నీ దరిచేర్చాలి. వస్తాను మరి."

అది విని ఆతృతగా ముందుకు వచ్చి- "అంత త్వరగా వెళ్ళిపోతున్నారా- వరలక్ష్మి అమ్మవారి పూజ పూర్తిచేస్తాను. ప్రసాదం తీసుకుని వెళ్ళండి" అంది.

"వీలుపడదేమో! ఇప్పుడు నా జీవితంలో నా కోసం అతి జాగ్రుతితో ఎదురు చూస్తున్నవారు ఇద్దరు. క్రింద ల్యాబ్ అసిస్టెంటు. మరొకరు మేఘాల సందునుంచి తొంగిచూస్తూ యమపాశంతో ఎనుముపై తిరుగుతూన్న యమధర్మరాజు. ఎనీహౌ- నీతో ఒక మాట అనాలనిపిస్తుంది. కాని అది చెప్పడానికి ఇది తగు తరుణమా కాదా అన్నది తేల్చలేకపోతున్నాను."

ఆమె ఉన్నపాటున భర్తను సమీపించి "చెప్పండి" అంది. ఆమెకు తెలియకుండానే ఆమె యేడుస్తూ మాట్లాడుతూంది. మాట్లాడుతూనే ఏడుస్తూంది.

"యు లుక్ మార్వెలస్- లైక్-ఏన్-ఏంజిల్. గుడ్‌బై!"

■